జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 13, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

# భర్తను హతమార్చిన భార్య



**కేశంపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** ప్రతినిధి మద్యం మత్తులో నిద్రిస్తున్న భర్తను తలపై సిమెంటు రాయి తో మోది చంపిన ఘటన కేశంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కొప్పు కుమార్ వయసు 35 కులం ఎస్సీ వృత్తి కూలి రోజు మద్యం తాగి వచ్చి అతని భార్య అయిన మాధవి పై గొడవపడేవాడు అని తెలిపారు రోజు తాగి వస్తున్న భర్తను ఎలాగైనా వధించాలని నిర్ణయించుకున్న మాధవి 11 తారీఖు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మద్యం తాగి మత్తులో నిద్రిస్తున్న తన భర్త అయినా కుమారును తలపై సిమెంట్ రాయితో మోదీ హతమార్చి నీటి సంపు లో పడవేసినట్లు అతని అన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

వివరాలు 4లో..




**ధారూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** పల్లెల్లో మద్యం ఏరులై పారుతున్న మద్యం విక్రయాలు.కష్ట జీవులను బానిసలుగా మార్చుతున్నమాఫియా పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం.- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు,వికారాబాద్ జిల్లాలొ ఎ గ్రామంలొ చుసినా మద్యం ఏరులై పారుతున్నది.ప్రతి రోజు పుట్టగొడుగుల్లా అక్రమ మద్యం దుకాణాలు (బెల్టు షాపులు) వెలుస్తుండడంతో,కాయ కష్టంపై ఆధారపడే కష్టజీవులు సైతం మద్యానికి బానిసలవుతున్నా రు.ఫలితంగా కుటుంబాలలో కలహాలు,ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోతున్నాయి.గతంలో పట్టణా లకే పరిమితమైన మద్యం నేడు పచ్చని పల్లెల్లోనూ యథేచ్ఛగా విక్రయాలు జరుగుతఃన్నాయి.గల్లీకో బెల్టుషాప్ ఏర్పాటు చేస్తూ,అక్రమ మద్యం మాఫియా అందిన కాడికి దండుకుంటఃన్నది.వైన్ షాపులకు సమయ వేళలు ఉన్నప్పటికీ, గ్రామాల్లోని కిరాణా షాపులు, అనధికారిక దుకాణాల్లో మద్యం నిరంతరం అందుబాటులో ఉంచుతుండడంతో తెల్లారకముందే మద్యం సేవించే పరిస్థితి ఏర్పడింది.ఒక్కో వైన్ షాప్ పరిధిలో కనీసం 40నుంచి 50 బెల్టు షాపులు అనుబంధంగా విక్రయాలు కొనసాగిస్తున్నాయని తెలుస్తున్నది.వైన్ షాపుల నిర్వాహకులు తమ టార్గెట్లు చేరుకు నేందుకు బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు భలంగా వినిపిస్తున్నాయి.బెల్టు షాపుల నిర్వాహకులు ఎంఆర్పీ ధరలకు కొనుగోలు చేసి,ఒక్క క్వార్టర్ బాటిల్ రూ.2

వివరాలు 6లో..

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - చేవెళ్లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయ ాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుం చి ఐదు సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు



వివరాలు 5లో..

# బొడ్రాయి పండుగ నిర్వహించడం అభినందనీయం

అన్ని రాజకీయ పార్టీలు,అన్ని
కులాల పెద్దలు కలసి
నిర్వహించడం
అభినందనీయం
ఈ ఐక్యతను భవిష్యత్తులోనూ
ఇలాగే కొనసాగించాలి
ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి,
కమిటీ సభ్యులకు ధన్యవాదాలు
మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



వివరాలు 5లో..

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేయించాలి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** పిల్లలకు పోలియో సోకకుండా వారి నిండు జీవితానికి రక్షణగా తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు లింగంపల్లి విలేజ్ బస్తీ దావఖానాలో స్థానికంగా నివసిస్తున్న పేద ప్రజల పిల్లలకు డీఎం హెచ్ ఓ డాక్టర్ లలితా దేవి తో కలిసి పోలియో టీకాను వేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా నూతనంగా రంగారెడ్డి జిల్లా మెడికల్ %డ% హెల్త్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టిన లలితాదేవి గారిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ చుక్కలు వేయించేల చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాకేష్, డాక్టర్ ఉమా దీపిక, డాక్టర్ మొహమ్మద్ ఆవేజ్, హీన, డాక్టర్ సమీన, డాక్టర్ జ్యోత్స్న, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సైదులు యాదవ్, మహేష్, సాయి, రాకేష్, శరణ్, ముంతాజ్ బేగం, సరోజిని శ్యామల హాస్పిటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.




# పోలియో చుక్కలు వేయిద్దాం పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

### - బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట్ జిహెచ్ఎంసి వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 0-05 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కల వేస్తున్న కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం పోలియో చుక్కల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ... అప్పుడే పుట్టిన పసిబిడ్డ నుంచి ఐదేళ్లు లోపు పిల్లలందరికీ ఖచ్చితంగా పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా వారి నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి చిన్నారులకు పోలియో రహిత భవిష్యత్తును అందిద్దాం అని తెలియజేశారు. మీరు వేయించే రెండు చుక్కలు మీ పిల్లల పోలియో రహిత నిండు జీవితానికి అండగా ఉంటుందని అన్నారు. కావున అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ల లోపు వారందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు కాలనీవాసులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హాఫీజ్ పేట్ డివిజన్ లో బీజేపీ బలమైన శక్తిగా అవతరిస్తుంది

### - కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హాఫీజ్ పేట్ డివిజన్




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ కార్యవర్గ సమావేశం జరిగింది, గంగారం గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్ నివాసం వద్ద జరిగింది, ఈ సమావేశంలో డివిజన్ లో నిర్వహించవలసిన సంస్థాగత విషయాలపై చర్చించి, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ లోని యువ మోర్చా, ఓబీసీ మోర్చా మహిళా మోర్చా కమిటీలు ప్రకటించడం జరిగింది, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మహిళా మోర్చా డివిజన్ అధ్యక్షురాలుగా నిర్మలా రాధాకృష్ణ , ఓబీసీ మోర్చా డివిజన్ అధ్యక్షులుగా నరసింహ యాదవ్, ఓబీసీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా నరసింహ చారి, కోశాధికారిగా పవన్ కుమార్, కార్యదర్శులుగా శేఖర్ ముదిరాజ్ నాగేశ్వర రావు, శ్రీనివాస్, యువ మోర్చా డివిజన్ అధ్యక్షులుగా మహేష్ గౌడ్, యువ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, ఉపాధ్యక్షులుగా వినయ్ కుమార్, కార్యదర్శిగా దత్తాత్రేయ, మహేష్ యాదవ్ నియమితులైనారు. వారికి హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, డివిజన్ బీజేపీ ఇంచార్జ్, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మూల అనిల్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, మహిళా మోర్చా నాయకురాలు వినయ, జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు చేతులమీదుగా నియామక పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా:- రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ అనిల్ గౌడ్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హాఫీజ్ పేట్ డివిజన్ లో పూర్తి స్థాయిలో పోలింగ్ బూత్ కమిటీ ఏర్పాటు చేయాలి, సంస్థాగతంగా నిర్వహించవలసిన వివిధ కమిటీలు తక్కువ సమయంలో పూర్తిచేసుకొని, జిహెచ్ఎంసి ఎన్నికల సమయానికి హాఫీజ్ పేట్ డివిజన్ లో బీజేపీ పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి, బీజేపీ పార్టీ ఫ్యామిలీ పార్టీ కాదు, బీజేపీ పార్టీ సిద్ధాంతాల కోసం , భారత దేశం కోసం, దేశ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తుంది అని అన్నారు, హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం మరియు శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ సూచన మేరకు డివిజన్ స్థాయిలో ప్రతీ బీజేపీ కార్యక్రమాలు మరియు స్థానిక సమస్యలపై పోరాటం చేసి, సమస్యలను పరిష్కరించే విధంగా హాఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ పనిచేసిందని, రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి డివిజన్ లో బీజేపీ బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవాల్ యాదవ్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మహిళా మోర్చా నాయకురాలు వినయ, మాజీ అధ్యకులు శ్రీధర్ రావు, మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు, బీజేపీ మహిళా నాయకురాలు పార్వతి, డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో శివాజీ, డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్, కార్యదర్శి రాజు యాదవ్, ఇతర పదాధికారులు, డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, శక్తీ కేంద్రం ప్రముఖ్, ప్రభారీలు , పోలింగ్ బూత్ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి

### - కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ ప్రభుత్వ పాఠశాల ఎస్ కే డి నగర్ డిపిఎస్ స్కూల్ టీచర్స్ కాలనీ వినాయక మండపంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో బిబి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రెండు చుక్కలు, జీవితానికి ఒక మెట్టు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలి అని. పిల్లలను పోలియో మహమ్మారి నుండి కాపాడుకోవడానికి, భవిష్యత్తులో వారు ఆరోగ్యంగా ఉండడానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మౌనిక, లేక శ్రీ, అక్సా పాల్ మరియు టీచర్స్ కాలనీ ఫేస్ టు అధ్యక్షులు శివ, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు

## పోలియో రహిత తెలంగాణ లక్ష్యంగా పోలియో మందు

### - డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



**సికింద్రాబాద్, అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):** తార్నాక డివిజన్‌లోని బస్తీ దవాఖాన ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "తల్లిదండ్రులందరూ బాధ్యతగా వ్యవహరించి ఐదు ఏళ్ల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి. పోలియో వ్యాధి నుండి రక్షణ పొందడానికి పోలియో టీ కా మాత్రమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు. కాబట్టి చిన్న పిల్లల ఆరోగ్యం పై నిర్లక్ష్యం చేయకుండా తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వేయించాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ సేవలు అద్భుతం: స్టేట్ బ్యాంకు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్

### - పల్స్ పోలియో వాలంటరీలకు భోజనాలు అందచేత




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి ఆరోగ్య కేంద్ర పరిధిలో వాలంటీర్లుగా పనిచేస్తున్న 700 వాలంటరీలకు లయన్ క్లబ్ ఆఫ్ హెూప్, హెూప్ ఫౌండేషన్ ఉదయం టిఫిన్స్ తో పాటు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మర్రి భాస్కర్ , హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి భోజనాలను అందచేశారు. హెూప్ ఫౌండేషన్ ద్వారా వాలంటీర్లకు భోజన సదుపాయాలు కల్పించడం పట్ల కొండ విజయ్ కుమార్ ని అభినందించారు. శేరిలింగంపల్లి పరిధిలో 133 కేంద్రాలకు భోజనాలను అందించడం పట్ల వైద్య అధికారులు ప్రత్యేక ధన్యవాదాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు బర్క మల్లేష్ యాదవ్, మారం ప్రసాద్, సింఘదాసరి రాజశేఖర్, వడ్ల విష్ణు మూర్తి, పీటర్ పాల్గొన్నారు.

# అమెరికా ఈబి-5 ఇన్వెస్టర్ వీసా పై అవగాహన సదస్సు ఐఏసిసి

## గ్రీన్ కార్డ్ పొందేందుకు ఇప్పటికీ వేగవంతమైన మార్గం ఈబి-5 వీసా అమెరికా ఇమిగ్రేషన్ నిపుణులు





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):**ఇండో-అమెరికన్ చాంబర్ ఆఫ్ కామర్స్ భారత్-అమెరికా ఆర్థిక సంబంధాలను బలోపేతం చేసే ద్వైపాక్షిక వాణిజ్య సంస్థ, శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని డెక్కన్ సరాయి హోటల్ (హైటెక్ సిటీ,రాయలసీమ మైండ్‌స్పేస్ సమీపంలో)లో యూఎస్ఏ ఈబి-5 ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రాం అవగాహన అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించింది. ఈ సమావేశాన్ని యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ నుండి అనుమతి పొందిన ఈబి-5 రీజినల్ సెంటర్ అయిన న్యూయార్క్ ఇమిగ్రేషన్ ఫండ్ బృందం ముందుండి నిర్వహించింది. ఈ సందర్భంగా అమెరికా ఇమిగ్రేషన్ న్యాయవాది ఇల్యా ఫిష్కిన్, ఈబి 5ఐ వీఈ ఇమిగ్రేషన్ సర్వీసెస్ భాగస్వాములు సుబ్బరాజు పెరిచెర్ల సంపన్న్ మల్హోత్రా ప్రసంగించారు. ఈ సదస్సుకు 50 మందికి పైగా పారిశ్రామికవేత్తలు,ఐఏసిసి సభ్యులు హాజరయ్యారు. ఇల్యా ఫిష్కిన్ మీడియాతో మాట్లాడుతూ:..ఇటీవల అమెరికా వీసా నిబంధనల విషయంలో భారతీయులకు ఎదురవుతున్న క్లిష్టతలు, ఇతర వీసా కేటగిరీలలో భారీగా పెరిగిన వెయిటింగ్ లిస్టుల దృష్ట్యా, ఈబి-5 వీసా ఇప్పటికీ అమెరికన్ గ్రీన్ కార్డ్ పొందడానికి వేగవంతమైన మార్గం అని పేర్కొన్నారు. అయితే, ఎవరైనా పెట్టుబడిదారులు ఈ ప్రోగ్రాంలో భాగమవ్వాలనుకుంటే, వారు ఎంచుకునే రీజినల్ సెంటర్, ప్రాజెక్టుల చరిత్ర, పూర్వాపరాలు, న్యాయపరమైన కేసులు, విఫలమైన ప్రాజెక్టులు,గత పెట్టుబడులపై లాభాల రాబడి వంటి అంశాలను బాగానే పరిశీలించాలి అని సూచించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసా నిబంధనలను కఠినతరం చేసిన నేపథ్యంలో,భారతీయులు అమెరికాలో స్థిర నివాసం కోసం అమెరికాలో పెట్టుబడి పెట్టి గ్రీన్ కార్డ్ పొందండి అనే స్కీమ్ పై ఆసక్తిని చూపుతున్నారు. అధికారికంగా దీనిని ఈబి-5 ఇమిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రాంగా పిలుస్తారు. భారతీయులు సహా ఇతర దేశాల పెట్టుబడిదారులకు ఈ ప్రోగ్రాం అందుబాటులో ఉంది. సుబ్బరాజు పెరిచెర్ల సంపన్న్ మల్హోత్రా మాట్లాడుతూ:..తాజా వలస విధానాల క్రమంలో అమెరికాలో శాశ్వత నివాసం పొందడం విదేశీయులకు మరింత కష్టతరమవుతోంది. అందుకే అమెరికా ప్రభుత్వం ఈబి-5 ఇమిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రాం ద్వారా అర్హత కలిగిన వ్యక్తులకు, వారి కుటుంబాలకు శాశ్వత నివాసం అవకాశాన్ని కల్పిస్తోంది" అని వివరించారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకి పోలియో చుక్కలు వేసిన.... టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** పోలియో వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడం ద్వారా పోలియోను నిర్మూలించడానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా రాష్ట్రంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ డ్రైవ్ ఆదివారం నాడు జరిగింది. ఈ కార్యక్ర మానికి కాంగ్రెస్ టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్మాత్మకం గా చేపట్టిన లిఈ పల్స్ పోలియో కార్యక్రమం లో 5 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వారి బంగారు భవితకు బాటలు వేసిన వరం అవుతాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు ఉత్సాహం గా పాల్గొన్నారు



# రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ఉచిత మేనోపాస్ మెగా శిబిరం



**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల రాందేవ్ రావ్ హాస్పిటల్ లో ప్రపంచ మేనోపాస్ దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ఉచిత మేనోపాస్ మెగా క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు ను నేషన్స్ బెన్ఫిట్స్ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పత్తికొండ విజయ స్పాన్సర్ చేసారు. ఈ మెగా క్యాంపు డాక్టర్ ఛాయాదేవి (హెచ్ఓడి, ఓబిజి) ఆధ్వర్యంలో జరిగిన మెగా క్యాంపు లక్ష్మి కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ పత్తికొండ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం గా ఉంటే, కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. డాక్టర్ ఛాయా దేవి మాట్లాడుతూ నేషన్స్ బెనిఫిటిస్ వారికీ ధన్యవాదములు తెలిపారు. మరో ముఖ్య అతిథి రోజా రంగా రావు హాజరై మాట్లాడుతూ ఉమెన్స్ ఎంపవర్మెంట్ కోసం గా హాస్పిటల్ చేస్తున్న సేవలను కొనియాడారు. హాస్పిటల్ ఎండీ, డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ సమాజం ఆరోగ్యం గా ఉండాలంటే ప్రతి స్త్రీ మేనోపాస్ గురించి అవగాహన, క్యాంపు నిర్వహించాలని అన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ వారు రాందేవ్రావు ఆసుపత్రి కి రూ. 5,00,000 లక్షల విరాళాన్ని అందించారు. ఈ క్యాంపు లో ఫ్రెండ్స్ అఫ్ రాందేవ్ ఐటీ ప్రొఫెషన్ నేలపాలి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని యోగ, ఫిజిఓథెరపీ విభాగాన్ని ప్రారంభించారు. ఈ క్యాంపు ను 200 మందికి ఉపయోగించుకున్నారు. ముగింపు కార్యక్రమం లో ప్రముఖ వ్యాపారావేత్త సతీమణి సుజాత సూర్య రాజు పాల్గొని మేనోపాస్ మీద అవగాహనా సమాజానికి, స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం అని అన్నారు. ఇలాంటి కార్యక్రమం చేసినందుకు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో కుముదీని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ అర్చన మొరే పాల్గొన్నారు.




## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం- నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి పరిధిలోని వినాయకనగర్ వాసులు మొహమ్మద్ నబి రసూల్ అన్సారీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేక లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 100,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు రూ 100000/- ( ఒక లక్షల రూపాయలు ) సిఎంర్ఎఫ్ లోక్ మంజూరి పత్రాలను ఎండీ నబి రసూల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్ ,సిద్దనోల సంజీవ రెడ్డి, న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, దుడ్డు రాహుల్,సలీమ్ తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం ప్రజా సమస్యల పరిష్కానికి కృషి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తెలంగాణ స్టేట్ రోలర్ స్కేటింగ్ వారు నిన్న సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలో విజేతగా నిలిచిన మల్లంపేట్ కె.వి. ఆర్ వ్యాలీ నివాసులు జొన్నల తన్విష్ తేజ్ (%ం/శీ%. నరేష్) గారు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారినీ అభినందించారు, క్రీడా పోటీల్లో రాణించాలని తెలియజేశారు. అనంతరం ఇటీవల విజయవాడలో బోధిధర్మ వారు నిర్వహించిన పోటీల్లో విజేతగా నిలిచిన బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ నివాసులు కొర్ర రాము వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారినీ అభినందించారు, క్రీడా పోటీల్లో రాణించాలని తెలియజేశారు.

## విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందజేత



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** గత రెండు సంవత్సరాల క్రితం జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉండే వడ్డే చంద్రశేఖర్ తండ్రి వడ్డే నర్సింహులు... రాజీవ్ గృహకల్పలో కరెంట్ పనిచేస్తుకుంటుండగా ఇనుప నిచ్చెనకు 11 కె.వి లైన్ తగిలి కరెంట్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పిస్తూ బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ద్వారా అందిన నష్ట పరిహార చెక్కును ఈరోజు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, నాయకులు వేమా రెడ్డి, ఈ. వెంకటేష్, మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఐదు సంవత్సరాలలో లోపు చిన్నారులకు విధిగా పోలియో చుక్కలు వేయించాలి

## - టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో పోలియో తిరిగి రాకుండా చూసేందుకు ఆదివారం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ సహా ఆరు జిల్లాల్లో ప్రత్యేక పల్స్ పోలియో టీకా కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి లోని రాందేవ్ రావు హాస్పిటల్ ఏర్పాటు చేసిన శిబిరంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చిన్నారులకు పోలియో చుక్కలు స్వయంగా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో కేసులు నమోదవుతున్న పొరుగు దేశాల నుంచి రాకపోకలు ఉన్నందున ఐదేళ్ల లోపు ఉన్న దాదాపు 17.5 లక్షల మంది పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ ఎమ్ సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలి

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన మందుల శివకుమార్

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్క తల్లి తండ్రి ఐదు సంవత్సరాలు దాటిన చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ బస్తీ దవాఖాన లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో చుక్కల టీకా కార్యక్రమానికి కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల శివకుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పోలియో కేసులు నమోదు అవుతున్న సందర్భంగా ఐదు ఏళ్ల లోపు పిల్లలకు టీకాలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు ఐదు సంవత్సరాల వయసు ఉన్న ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల వారి బంగారు భవితకు బాటలు వేసినవరం అవుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ ఊహ, ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు, శంకర్రావు, వాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పోసాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది

## - కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గణ విజయం సాధిస్తుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జోష్యం చెప్పారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోగల వెంకటరావు నగర్ కమ్యూనిటీ హాల్లో నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ తో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ చేసిన మంచి పనులను అలాగే నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలని రాబోయే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా శాంతియుతంగా తిప్పికొట్టేటట్టు



అభివృద్ధితోనే సమాధానం చెప్పాలని, ఎక్కడా కూడా వ్యక్తి గత విమర్శలకు పోకుండా ముందుకు వెళ్లాలని సూచనలు చేశారు.

# జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

## - ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్
## - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకుల ధర్నా, నిరసన

**యాచారం, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మూలి మహేష్ ఇతరులు మాట్లాడారు. దాడి ఘటనను సుప్రీంకోర్టు సుమాటోగా తీసుకొని దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ను తక్షణమే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నల్లజెండాలతో పది రోజులపాటు నిరసన ఉద్యమ కార్యచరణను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 13 చలో కలెక్టరేట్, 17న మండల కార్యాలయ ముట్టడి, 22న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిరసనలో మండల ఉపాధ్యక్షుడు మంద లింగం, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరు కొండల్. తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామములో అనురాధ శిష్య బృందం చే భరతనాట్యం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం రాగసుధ డాన్స్ అకాడమీ అనురాధ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఆనంద నర్తన గణపతి, పుష్పాంజలి, శివ స్తుతి, గణపతి కౌతం, మహాగణపతిమ్, జావళి, తిల్లాన, శ్రీమన్నారాయణ, దుర్గాదేవి, అలరిపు, భో శంభో, మహాలక్ష్మి కౌతం, సరస్వతి స్తుతి, మూషిక వాహన, మొదలైన అంశాలను సహస్ర, అద్వైత, శాన్విక, హంసిక, ఆర్య, నక్షత్ర, ప్రీతీ, రాగ, సౌజన్య, అనన్య, భాగ్య, శాన్వి, స్వాతి, మనస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# జ్యోతి సేవా సంస్థ సభ్యులందరికీ



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి )** మన జ్యోతి సేవా సంస్థ 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 84వ కార్యక్రమాన్ని జరుపు కుంటున్న సందర్భంగా 12 10 2025 ఆదివారం ఉదయం 11:30 నిమిషాలకు నైటింగేల్ గర్ల్స్ హోమ్ ముషీరాబాద్ బస్టాండ్ వెనకాల (గతంలో మన జ్యోతి సేవా సంస్థ నుండి చాలాసార్లు కార్యక్రమాలు అందులో చేసినాము గవర్నమెంట్ హై స్కూల్ కూడా ఉంది)సభ్యులందరూ తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరు తమసోమా జ్యోతిర్గమయా సుబ్రహ్మణ్యం, దయానంద్, సత్యనారాయణ, హనుమంతరావు, సాయి కిషోర్, దాస్, ఉమా ప్రసాద్, నరసింహ, వెంకట్రావు, నారాయణ, బాలాజ్, ప్రకాష్, మురళి తదితరులు పాల్గొన్నారు

# భర్తను హతమార్చిన భార్య



**కేశంపేట అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) ప్రతినిధి** మద్యం మత్తులో నిద్రిస్తున్న భర్తను తలపై సిమెంటు రాయి తో మోది చంపిన ఘటన కేశంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కొప్పు కుమార్ వయసు 35 కులం ఎస్సీ వృత్తి కూలి రోజు మద్యం తాగి వచ్చి అతని భార్య అయిన మాధవి పై గొడవపడేవాడు అని తెలిపారు రోజు తాగి వస్తున్న భర్తను ఎలాగైనా వధించాలని నిర్ణయించుకున్న మాధవి 11 తారీఖు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మద్యం తాగి మత్తులో నిద్రిస్తున్న తన భర్త అయినా కుమారును తలపై సిమెంట్ రాయితో మోదీ హతమార్చి నీటి సంపు లో పడవేసినట్లు అతని అన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## జ్యోతి సంస్థ చేసే సేవలు అభినందనీయం

**నలుగురుతో ఏర్పడి 45 మందికి చేరుకున్న జ్యోతి సేవా సంస్థ 84వ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకున్న జ్యోతి సేవా సంస్థ**





**కూకట్ పల్లి, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ నగరంలోని సనత్ నగర్ లో గల ఆస్బెస్టాస్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించి సమాజానికి ఏదో ఒక మంచి చేయాలని ఆలోచనతో సుబ్రహ్మణ్యం, దయానంద్, సత్యనారాయణ, హనుమంతరావు లు జ్యోతి సేవా సంస్థను ఎన్నుకొని నిరుపేదలకు సేవలను అందించేందుకు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో 2004 జనవరి 26 న ప్రారంభించిన జ్యోతి సేవా సంస్థ ఈనాటికి 21 సంవత్సరాలు నిర్విఘ్నంగా సేవలందించారు. అదే కంపెనీలో విధులు నిర్వహించిన 15 మందిని వారి బోర్డు మెంబర్స్ గా చేర్చుకొని ప్రతినెల ప్రతి ఒక్కరూ 50 రూపాయల చొప్పున జమచేసి సంవత్సరానికి కొన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. ప్రస్తుతం 45 మందితో ఈ జ్యోతి సేవా సంస్థ కొనసాగుతుంది. ఈ తరుణంలో ఆదివారం ముషీరాబాద్ బస్టాండ్ వెనకాల గల నైటింగేల్ గర్ల్స్ హోమ్ లో సుమారు వందమందికి ఉచిత భోజనాన్ని అందించారు. జ్యోతి సేవా సంస్థల గా ప్రతి ఒక్కరు విధిగా చుట్టుపక్కల వారికి, నిరుపేదలకు యువత ముందుకు రావాలని జ్యోతి సేవా సంస్థ పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో తమకు తోచినంత సహాయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని జ్యోతి సేవా సంస్థఅధినేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి సేవ సంస్థ నిర్వాహకులు సాయి కిషోర్, దాస్, ఉమా ప్రసాద్, నరసింహ, వెంకట్రావు, నారాయణ, బాల్రాజ్, ప్రకాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చేవెళ్లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**





**చేవెళ్ల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):** పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో ఎమ్మెల్యే యాదయ్య పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరికి తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. చిన్నారుల్లో పోలియో వ్యాధి నివారణ కొరకు పిల్లల నిండు జీవితం కోసం కచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రజలు పోలియో చుక్కల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎస్సిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమత వెంకట్ రెడ్డి, డాక్టర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# బోడ్రాయి పండుగ నిర్వహించడం అభినందనీయం

**అన్ని రాజకీయ పార్టీలు,అన్ని కులాల పెద్దలు కలసి నిర్వహించడం అభినందనీయం**

**ఈ ఐక్యతను భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగించాలి**

**ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు**

**మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**





**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్12(ప్రజాజ్యోతి)** హైదరాబాదు నగరంలో హయత్ నగర్ అంతర్భాగమైన మన సంస్కృతి సాంప్రదాయాలను చక్కగా కాపాడుతూ అన్ని రాజకీయ పార్టీలు,అన్ని కులాల పెద్దలు ఏకతాటి పైకి వచ్చి బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట నియోజకవర్గం శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో బొడ్రాయి( నాభిశిల ) ప్రతిష్టాపన మహోత్సవానికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, బొడ్రాయి( నాభి శిల )కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి చాలా గొప్పదని బతుకమ్మ పండుగ అయిన, బొడ్రాయి పండుగ అయిన, దసరా పండుగ అయిన ప్రజలందరూ కలిసిమెలిసి గొప్పగా జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవానికి తనని ఆహ్వానించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. ప్రజలందరూ అమ్మవారి ఆశీర్వాదంతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అన్నారు. హైదరాబాదులో పెద్ద పెద్ద పెట్టుబడులు వచ్చి నూతన కంపెనీలు నెలకొల్పి వ్యాపారాలు అభివృద్ధి చెంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు వచ్చి, హైదరాబాదు నగరం అంతర్జాతీయంగా అభివృద్ధి చెంది పూర్వవైభవం రావాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కనుమరుగవుతున్న మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాణం పోస్తూ ప్రజలందరూ కలిసిమెలసి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బొడ్రాయి పండుగ వేడుకను జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలు అంటే కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమేనని, మిగతా రోజులన్నీ తమ ప్రాంత అభివృద్ధి కోసం, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాణం పోసేందుకు పాటుపడతామంటూ అన్ని పార్టీల రాజకీయ నాయకులు, అన్ని కుల సంఘాల పెద్దలు అంగరంగ వైభవంగా బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలందరూ బొడ్రాయి పండుగ ప్రతిష్ట మహోత్సవం వేళ భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని ఇక్కడకు వచ్చి సమర్పించడం హయత్ నగర్ లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఇదే ఆనవాయితీని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ పటంలో నిలపాలన్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాజీ మంత్రులు శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెం రవీందర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి,మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి,భాస్కర్ సాగర్,జకిడి రఘువీరారెడ్డి,గజ్జి భాస్కర్,బిజెపి నాయకులు శ్రీధర్ గౌడ్,ఎర్ర రవీందర్, పారంధ రమేష్,జనిగే విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే...

**మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ఆయన సమక్షంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరిక**



**మొయినాబాద్: అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి )**కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసి ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని వారికి తెలంగాణ ప్రజానీకం తగిన బుద్ధి చెప్పడం ఖాయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు కేతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కార్యకర్తలు వెంకట్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అనేక తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను అనేక రకాలుగా మోసాలు చేస్తూ పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు ఈ విషయాలన్నీ గుర్తించి గత కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తూ మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆసక్తి చెంది బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కానీ టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తప్పుడు హామీలతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారని ఈ విషయాన్ని అందరూ గమనించాలని సూచించారు. గత పది సంవత్సరాల నుంచి పేద ప్రజల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలు తీసుకొచ్చి పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని గుర్తు చేశారు. వీటన్నిటిని గుర్తించి నేడు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరెందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ఖాయమన్నారు. అప్పటివరకు పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని సూచించారు. వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు నాయకులు సురేష్, భాస్కర, శ్రీనివాస్, కుమార్, మహేందర్, సుమన్, వినోద్, కిరణ్, మైపాల్,లోకేష్, చరణ్, హరి, వెంకట్, శ్రీకాంత్,బాలాజీ, ఇస్మాయిల్,శివ,భారత్ ,మహేష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

**- సిసి రోడ్లు పనులు ప్రారంభించిన మాజీ ఎంపిటిసి యాదమ్మ పోచయ్య, మాజీ సర్పంచ్ అనంతరాములు**

**చేవెళ్ల అక్టోబర్ 12(ప్రజా జ్యోతి):**ఆలూరు గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే కాలే యాదయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆలూరు గ్రామం మాజీ ఎంపీటీసీ గోపులారం యాదమ్మ పోచయ్య, మాజీ సర్పంచ్ అనంతరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదిరెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు 10 లక్షలతో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే యాదయ్య అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించుకొని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రతి వాడలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు పనులు చేపడుతున్నామన్నారు. అలాగే ఎమ్మెల్యే తో మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో పెస్కారి రాజు, తలారి రాజు, అశోక్, సునీల్ కుమార్, సుదర్శన్, సిహెచ్ శంకరయ్య, సిహెచ్ నరసింహులు, ఆనందం, రుక్కయ్య, సిహెచ్ జంగయ్య, సిహెచ్ బాలరాజు, చెట్టు కింద శ్రీనివాస్, ప్రశాంత్, పొట్ట వెంకటేష్, బర్ల బుచ్చయ్య, సోలిపేట రాజు చేనిగళ్ళ మహేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పరిగికి 400 కేవిఏ సబ్ స్టేషన్ మంజూరు

**- ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి**
**- భవిష్యత్తులో విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా పరిగి ప్రాంతం**
**- పరిగి మండలంలో పై 6 సబ్ స్టేషన్ లకు త్వరలో శంకుస్థాపన**



**పరిగి, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :** పరిగి మండలం రంగాపూర్ వద్ద 400 కేవిఏ సబ్ స్టేషన్ మంజూరు అయ్యి స్థల సేకరణ గురించి ఆర్డర్ రావడం జరిగింది అని ఎమ్మెల్యే డా టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. పరిగి పట్టణంలో ని వారి నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయినటువంటి 400 కేవిఏ సబ్ స్టేషన్ ను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటి వరకు పనులు కాలేకపోయాయి అని తెలిపారు. తాను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి నట్లు కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు తన అభ్యర్థన మేరకు పరిగి కి 400 కేవిఏ మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సుమారు 400 కోట్ల తో 400 సుమారుగా సబ్ స్టేషన్ నిర్మిస్తారని తెలిపారు. త్వరలో ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క పరిగి కి విచ్చేసి 220 కేవిఏ సబ్స్టేషన్ వద్ద మరో 8 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన కార్యక్రమం ఉంటుంది అని తెలిపారు. అధికారులు స్థల సేకరణ గురించి పని చేస్తున్నారు అని తెలిపారు. పరిగి నియోజకవర్గంలో ఇప్పటికే 220 కేవిఏ సబ్స్టేషన్ తో పాటు సోలార్, విండ్ లాంటి విద్యుత్ ఉత్పాదకత కేంద్రాలుగా ఉండి పరిగి ప్రాంతం విద్యుత్ ఉత్పత్తికి కేంద్రంగా భవిష్యత్తులో నిలుస్తుందని తెలిపారు. కిస్టాపూర్, తిరుమల పూర్, గండీడ్, చౌదర్ పల్లి, లో 132 కేవిఏ స్టేషన్ల శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గట్టుపల్లి, పూడూరు మండలం, నస్కల్ పరిగి మండలం, గూడూరు దోమ మండలం, కొత్తపల్లి తాండ చౌడపూర్ మండలం, జాఫర్ పల్లి మండలం పరిగి, గోవిందాపూర్ పరిగి మండలలో పై 6 సబ్ స్టేషన్ లు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృధి చేస్తుందని గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఎలాంటి పోరాటమైన చేసి 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ జనరల్ సెక్రెటరీ హనుమంతు ముదిరాజ్ బ్లాక్ బి అధ్యక్షులు భరత్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీనియర్ నాయకులు చిన్న నరసింహులు అక్బర్ సర్వర్ టౌర్య నాయక్ ఆనంద్ మాధవ రెడ్డి ఖదీర్ వెంకటేష్ రమేష్ సాయిరాం అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నివారణ ప్రజా భద్రతను బలోపేతం చేయాలి

## - సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకట్



**మోమిన్ పేట్ అక్టోబర్ 12 ప్రజా జ్యోతి** నేరాల నివారణ ప్రజా భద్రతను బలోపేతం చేయడానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ వెంకట్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ చిన్న పెద్ద వ్యాపార సంస్థలు బ్యాంకులు పెట్రోల్ బంకులు దుకాణాలు విద్యాసంస్థలు ఇల్లు వ్యాపార ప్రదేశాలు వీధులు కాలనీల వద్ద సీసీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ శాఖ సూచించారు సీసీ కెమెరాలు నేటి కాలంలో నేర నియంత్రణ తో అత్యంత సమర్థవంతమైన ఆయుధంగా మారాయని అన్నారు వీటి ద్వారా నేరాలు జరిగే అవకాశం తగ్గుతుందని నేరాలు జరిగితే నిందితులను త్వరగా గుర్తించేందుకు సహాయపడుతుందని ప్రజలలో భద్రతాభావం పెరుగుతుందని పోలీస్ శాఖ నివారణలకు విలువైన ఆధారాలు లభిస్తాయని రహదారులు బస్తీలు మార్కెట్లు పబ్లిక్ ప్రదేశాలలో చట్ట శాంతి కాపాడటానికి దోహదపడతాయని అన్నారు సీసీ కెమెరాలను ఎక్కడ ఎలా ఏర్పాటు చేయాలో సంబంధిత ఎస్సైలు వీటి అధికారులు ప్రజలకు మార్గదర్శకత్వం అందిస్తారని అన్నారు అవసరమైతే పోలీస్ శాఖ సాంకేతిక బృందం కూడా సలహాలు ఇస్తుందని తెలిపారు అందువల్ల ప్రతి పౌరుడు తన ప్రాంత భద్రత కోసం ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రతి ఇంటికి కెమెరా ప్రతి వీధికి భద్రత కవచం అనే నినాదంతో నేరాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు షాపులు




**ధారూర్ అక్టోబర్ 12(ప్రజా జ్యోతి)**
పల్లెల్లో మద్యం ఏరులై పారుతున్న మద్యం విక్రయాలు. కష్ట జీవులను బానిసలుగా మార్చుతున్నమాఫియా పచ్చని సంసారాలను పాడు చేస్తున్న మద్యం.

– పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు, వికారాబాద్ జిల్లాలో ఎ గ్రామంలో చుసినా మద్యం ఏరులై పారుతున్నది. ప్రతి రోజు పుట్టగొడుగుల్లా అక్రమ మద్యం దుకాణాలు (బెల్టు షాపులు) వెలుస్తుండడంతో, కాయ కష్టంపై ఆధారపడే కష్టజీవులు సైతం మద్యానికి బానిసలవుతున్నా రు. ఫలితంగా కుటుంబాలలో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోతున్నాయి. గతంలో పట్టణా లకే పరిమితమైన మద్యం నేడు పచ్చని పల్లెల్లోనూ యథేచ్ఛగా విక్రయాలు జరుగుత ుున్నాయి. గల్లీకో బెల్టుషాప్ ఏర్పాటు చేస్తూ, అక్రమ మద్యం మాఫియా అందిన కాడికి దండుకుంటున్నది. వైన్ షాపులకు సమయ వేళలు ఉన్నప్పటికీ, గ్రామాల్లోని కిరాణా షాపులు, అనధికారిక దుకాణాల్లో మద్యం నిరంతరం అందుబాటులో ఉంచుతుండడంతో తెల్లారకముందే మద్యం సేవించే పరిస్థితి ఏర్పడింది. ఒక్కో వైన్ షాప్ పరిధిలో కనీసం 40నుంచి 50 బెల్టు షాపులు అనుబంధంగా విక్రయాలు కొనసాగిస్తున్నాయని తెలుస్తున్నది. వైన్ షాపుల నిర్వాహకులు తమ టార్గెట్లు చేరుకు నేందుకు బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు భలంగా వినిపిస్తున్నాయి. బెల్టు షాపుల నిర్వాహకులు ఎంఆర్పీ ధరలకు కొనుగోలు చేసి, ఒక్క క్వార్టర్ బాటిల్ రూ. 20నుంచి 30 అధికంగా వసూలు చేస్తూ అక్రమ సంపాదనకు తెరలేపుతున్నారు.

**– ఇంత జరుగుతున్నా నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ,**

గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా అక్రమ విక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం ప్రజలు అంటున్నారు, ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి సమచారం అందించిన పట్టించుకోకుండా ఆఫీస్ కు వచ్చి పిర్యాదు రాసి ఇవ్వాలని అప్పుడు మాపై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని ఉచిత సలహాలు ఇవ్వడంతో వాళ్ళ పనితీరు ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచని ప్రజలు అంటున్నారు, "గ్రామాల్లో నిత్యం పర్యవేక్షణ చేసి, బెల్టు షాపులను అరి కట్టాల్సింది పోయి, ఎక్సైజ్ అధికారులు 'మామూళ్ల మత్తులో' జోగుతూ అక్రమ మద్యం షాపుల నిర్వాహకులను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని." స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు శంకర్ యాదవ్**



**మోమిన్ పెట్ అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి)** కృషితో మోమిన్ పేట్ మండల కేంద్రం నుండి చీమలదరి గ్రామం వరకు గత పది సంవత్సరాల నుండి అధ్వానంగా మారిన రోడ్డు పరిస్థితిపై స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించడానికి రోడ్డు ప్యాచ్ వర్క్ ని మొదలుపెట్టడం జరిగింది... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ప్రజా సంఘాలు



**కులకచర్ల అక్టోబర్ 12( ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన గజ్జి వెంకటయ్య వారం రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో చనిపోవడం జరిగింది. ఆయన కుటుంబం సభ్యులు భార్య ముగ్గురు పిల్లలు వాళ్ళ అమ్మ అందరు కూడా పేదరికంతో ఇంటి యజమాని లేని అనాధలుగా బాధలో ఉన్నారు. సోషల్ మీడియా ద్వారా సమాచారం అందుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు నాయకులు అందరు కలిసి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని జిల్లా వాట్సాప్ గ్రూప్లో చర్చించడం వల్ల ఎవరికి తోచినంత ఆర్థిక సహాయం జమ చేసి ఈరోజు సాయంత్రం స్థానిక కులకచర్ల మండల నాయకులు ఘనపూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగని వెంకట్ రాములు, కస్లాపూర్ మాజీ ఎంపిటిసి ఎం. ఆశన్న, వికారాబాద్ జిల్లా పిఎస్ హెచ్ఎం అధ్యక్షులు తుప్పలి ఆనంద్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, వికారాబాద్ జిల్లా స్వేరోస్ ఉపాధ్యక్షులు సాల్వీడ్ వెంకటేష్, గండీడ్ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె. వివేకానంద్, కుల్కచర్ల మండలం ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇప్పాయిపల్లి మొగులయ్య, గండీడ్ అశోక్, గజ్జి కృష్ణ, చందు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్

**మొయినాబాద్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు**
**దేశం కోసం, ధర్మం కోసం, సంస్కృతి కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలి**



**మొయినాబాద్, అక్టోబర్ 12 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీలోని మమత స్కూల్ లో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శంకర్ పల్లి ఖండ మొయినాబాద్ మండల కేంద్రంతో పాటు గ్రామాలన్నీ, 100వ వార్షికోత్సవం సందర్భంగా స్వయంసేవకులు ఆదివారం సాయంత్రం పద సంచలనం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మమత స్కూల్ నుండి మొయినాబాద్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ నాయకులు మాట్లాడుతూ... దేశం కోసం, ధర్మం కోసం, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.